నిర్మాణ సంస్థ ఎండీ ఇంట్లో చోరీ

ఐదుగురు మహిళ ల అరెస్ట్

బంజారాహిల్స్,మార్చి 11: ప్రముఖ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నివాసంలో పనిచేస్తూ ఆభరణాలు, నగదు తస్కరించిన ముగ్గురు మహిళలతో పాటు వారికి సహకరించిన మరో ఇద్దరిని జూబ్లీహిల్స్ పో లీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నెం 22లో నివాసం ఉంటున్న జీపీఆర్ ఇన్‌ఫ్రా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీవీ.శేఖర్ రెడ్డి నివాసంలో ఇటీవల రూ.7.5లక్షల నగదుతో పాటు సుమారు రూ.26లక్షల విలువైన బంగారం, వజ్రాభరణాలు మాయమయ్యాయి. శేఖర్‌రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శేఖర్‌రెడ్డి ఇంట్లో సీసీ ఫుటేజీలతో పాటు ఇతర సాక్ష్యాలను పరిశీలించగా ఇంట్లో పనిమనుషులైన గుత్తి ప్రాంతానికి చెందిన హసీనా(30), కర్నూల్ జిల్లాకు చెందిన వాహెదా(20) , కడప జిల్లాకు చెందిన అనుష(22) చోరీకి పాల్పడ్డట్లు తేలింది. చోరీ చేసిన వస్తువుల్లో కొన్నింటిని వాహెదా తన తల్లి సలీమాకు పంపించగా, తస్కరించిన నగదులో రూ.3.5లక్షలను అనూష తన తల్లి ఆదిలక్ష్మికి ఇచ్చిందని పోలీసుల విచారణలో తేలింది. నిందితులను మంగళవారం అరెస్ట్ చేసిన వారి వద్ద రూ.4లక్షల నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

దొంగతనాల ముఠా అరెస్ట్

బంగారం, వజ్రాభరణాలు స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 11(నమస్తే తెలంగాణ): పనిచేసే చోట దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 7.5లక్షల నగదు, బంగారం, వజ్రాభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్‌హసీనా, షేక్ వహీదాలు అనుషలు దొంగతనం చేస్తే వారి వద్ద సలీమాబేగమ్, ఆదిలక్ష్మిలు కొనుగోలు చేస్తారని పోలీసులు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 22లో పనిచేస్తున్న సమయంలో రూ.35లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలు కొట్టేశారని వారు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ విధించిందని వారు తెలిపారు. నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించామని పోలీసులు పేర్కొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన అర్చకులు

సిటీబ్యూరో, మార్చి11(నమస్తే తెలంగాణ): జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ, ఈవో పురేందర్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బొగ్గులకుంటలోని దేవాదాయశాఖ కార్యాలయం ఎదుట అర్చకులు, స్వామీజీలు, హిందూసంఘాలు నిరసన చేపట్టారు. శక్తి పీఠాల్లో ఒకటైన ఆలంపూర్ జోగులాంబ ఆలయ పవిత్రతను కాపాడాలని కొత్తకోట ఆశ్రమ అర్చకుడు శివానందస్వామి అన్నారు. అనంతరం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి కొండాసురేఖను కలిశారు. వివరాలు మంత్రికి వివరించగా వెంటనే విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలంటూ దేవాదాయశాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LIMITED
(T.A.1454)
H.No. 4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003, Telangana, INDIA, Phone: 040-2789 6789, 2781 0234

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూల్ 8 (6) ప్రొవిజన్ తో చదివే సేక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల వేలం అమ్మకం ప్రకటన.

పద్మావతి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ కు తనఖా పెట్టిన మరియు ఆధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తి ."ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై వేలం అమ్మకం జరుప బడును అని ఋణ గ్రహీతలకు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు జారీ చేయడమైనది.

ఋణ గ్రహీత మరియు తనఖాదారుడు : శ్రీ. గొలుసుల వెంకన్న తండ్రి శ్రీ గొలుసుల ఎల్లయ్య, ఇంటి నెంబర్ :1-5-444/221, సూర్య నగర్ కాలనీ , ఓల్డ్ అల్వాల్ , సికింద్రాబాద్ హైదరాబాద్ ,తెలంగాణ 500010

హామీదారులు : 1 . శ్రీ. గొలుసుల భాను తేజ తండ్రి శ్రీ గొలుసుల వెంకన్న, ఇంటి నెంబర్ :1-5-444/221, సూర్య నగర్ కాలనీ , ఓల్డ్ అల్వాల్ , సికింద్రాబాద్ హైదరాబాద్ ,తెలంగాణ 500010

డిమాండ్ నోటీసు తేదీ : 26-09-2023 ప్రకారం బకాయి మొత్తం Rs.71,57,294/-(అక్షరాలా డెబ్భై ఒక్కో లక్షల యాభై ఏడు వేల రెండు వందల తొంభై నాలుగు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, చార్జీలు మొదలగునవి కలిపి రాబట్టుకొనుటకు.

రుణ ఖాతా దారు : శ్రీ. గొలుసుల వెంకన్న తండ్రి శ్రీ గొలుసుల ఎల్లయ్య మరియు శ్రీ వెంకట పద్మ ఇండస్ట్రీస్ సిమెంట్ బ్రిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్

1. రుణ ఖాతా నెంబర్ : 1001036000239 – బకాయి మొత్తం : Rs. 19.78 లక్షలు మాత్రమే & రుణ ఖాతా నెంబర్ : 1001073300572 – బకాయి మొత్తం : Rs. 41.91 లక్షలు మాత్రమే
2. రుణ ఖాతా నెంబర్ : 1001036000241 – బకాయి మొత్తం : Rs. 9.88 లక్షలు మాత్రమే

షెడ్యూల్ స్థిరాస్తి వివరముల-నివాస ఇంటి నెంబర్:1-5-444, (పాత నెంబర్ 4-100/1/221 కొంత) ఫ్లాట్ నెంబర్ : 221 కొంత(పశ్చిమాన), సర్వే నెంబర్ : 35,36 & 37, 200 చదరపు గజాలు లేదా 167.20 చదరపు మీటర్లు, విష్ణేశ్వర కో ఆప్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ లో, ఓల్డ్ అల్వాల్ , అల్వాల్ గ్రామం, GHMC మల్కాజ్ గిరి మండల్, రంగారెడ్డి జిల్లా హైదరాబాద్, తెలంగాణ. సరిహద్దులు: ఉత్తరం: 30"-0 " రోడ్, దక్షిణం: పొరుగు వారి ఇల్లు. ఫ్లాట్ నెంబర్ 230, తూర్పు: ఫ్లాట్ నెంబర్.221 పడమర: పొరుగు వారి ఇల్లు ఫ్లాట్ నెంబర్. 220

రిజర్వు ధర : Rs.1,20,00,000/- (అక్షరాలా కోటీ ఇరవై లక్షలు మాత్రమే) ధరావతు రూపాయిలు: Rs.12,00,000/- (అక్షరాలా పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల : 1,00,000/-(అక్షరాలా లక్ష మాత్రమే) ధరావతు చెల్లించ ఆఖరి తేదీ 26-03-2025 : మధ్యాహ్నం 2 గంటల లోపు .

బ్యాంకు కు తెలిసినంత వరకు పై ఆస్తి పై వేరే ఎటువంటి తాకట్టు రుణబారాలు లేవు.

అమ్మకం బహిరంగ వేలం ద్వారా తేదీ : 26-03-2025 నాడు సాయంత్రం 4 గంటలకు బ్యాంకు ఆవరణ లో జరుపబడును. నియమనిబంధనలు మరియు షరతులకు పని దినాలలో సంప్రదించండి: అధీకృత అధికారి, ముఖ్య కార్య నిర్వాహక అధికారి, మొబైల్ నెంబర్:7095078111/7095078222

తేదీ : 11-03-2025
స్థలం : సికింద్రాబాద్

Sd/- అధీకృత అధికారి
పద్మావతి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

ఉద్యోగాల నుంచి తొలగించి.. వీధిన పడేశారు

ఆర్టీసీ కార్మికులపై దమనకాండకు పాల్పడుతున్న ఎండీ సజ్జనార్ .. వెయ్యికోట్ల కుంభకోణంపై విచారణ జరిపించాలి ఆర్టీసీ మాజీ సెక్యూరిటీ అధికారి దుగ్గు రాజేందర్

సమావేశంలో మాట్లాడుతున్న దుగ్గు రాజేందర్

ఖైరతాబాద్, మార్చి 11 : టీజీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కార్మికులపై దమనకాండ సృష్టిస్తున్నారని ఆర్టీసీ మాజీ సెక్యూరిటీ అధికారి దుగ్గు రాజేందర్ ఆరోపించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సజ్జనార్ కార్మికుల మీద చేసిన దమనకాండ ఆర్టీసీ చరిత్రలో ఏ ఎండీ కూడా చేయలేదన్నారు. చిన్న చిన్న తప్పులను పెద్దగా చూపెట్టి కావాలనే తొలగించారన్నారు. సుమారు 600 మందిని అనైతికంగా ఉద్యోగాల నుంచి తీసివేశారన్నారు. కనీసం అప్పీలు కూడా చేసుకునేందుకు వీలు లేకుండా చేశారన్నారు. దీంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అప్పీలు మేళా పెట్టించి సుమారు 200 మందిని తిరిగి ఉద్యోగాల్లో తీసుకున్నారని, కానీ మిగతా 400 మందిని అప్పీలు చేసుకునేందుకు అర్హత కల్పించకపోవడంతో వారు వీధిన పడ్డారన్నారు. వారికి సైతం ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఐఏఎస్ అధికారులతో త్రీమెన్ కమిటీ వేసిందన్నారు. కానీ సజ్జనార్ సబ్ కమిటీ వేయించి మళ్లీ అడ్డుకున్నారన్నారు. సజ్జనార్ తన పదవీ కాలంలో చేసిన అక్రమాలు, అనైతిక పనులకు సంబంధించిన అంశాలతో కూడిన తొమ్మిది పేజీల నివేదిక ప్రధాన మంత్రి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, తెలంగాణ ముఖ్యమంత్రికి పంపించామని, లోకాయుక్తలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. బస్టాండ్లలో తమ బంధువులకు చెందిన వారికి వాటర్ బాటిళ్లు అమ్ముకునేందుకు అవకాశం కల్పించాడని, 2లక్షల కిలోమీటర్లు తిరిగే అవకాశం ఉన్నా దాన్ని స్క్రాప్ చేయించి కొత్త బస్సులు కొనుగోలు చేశారని, తద్వారా రెండు వైపులా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ఉద్యోగాల కోసం తాము బస్ భవన్, ప్రజాప్రతినిధులను కలవడానికి వెళితే పోలీసులను పెట్టి అడ్డుకుంటున్నారన్నారు. ప్రజావాణికి వెళితే స్పందన లేదని, కనీసం తమను సెక్రటేరియేట్‌లో కూడా అడుగుపెట్టనివ్వడం లేదన్నారు. ఆర్టీసీలో లేని సీవోవో పోస్టును సృష్టించి తనకు తెలిసిన వ్యక్తికి ఇచ్చాడన్నారు. చిన్న చిన్న తప్పులకు తమను తొలగించిన ఎండీ సుమారు వెయ్యి కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని, ఆ వివరాలను ప్రధాని, ముఖ్యమంత్రులకు పంపించానన్నారు. దీనిపై విచారణ జరిపించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ హన్మకొండ డిపోకు చెందిన కండక్టర్ అంబిక మాట్లాడుతూ..చిన్న చిన్న తప్పులను సాకుగా చూపుతూ తమను బలవంతంగా ఉద్యోగాల నుంచి తొలగించారని, తమ కుటుంబాన్ని వీధిన పడేశారన్నారు. తమ పిల్లలకు కనీసం తిండిపెట్టలేని పరిస్థితిల్లో ఉన్నామని కన్నీటి పర్యంతమయ్యారు. హన్మకొండ డిపో కండక్టర్ రజిత మాట్లాడుతూ.. ఉద్యోగం కోల్పోవడం వల్ల తమ కుటుంబాలు ఆగమయ్యాయని, ఇళ్లు గడవని పరిస్థితి నెలకొందన్నారు. పిల్లలను చదివించుకునే పరిస్థితి లేదని, ఇండ్లు కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కండక్టర్ శోభారాణి మాట్లాడుతూ.. తనకు భర్త లేడని, కండక్టర్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్నంత పోషించుకుంటున్నానని తెలిపారు. పిల్లలను ఎలా చదివించుకోవాలని, వారికి పెండ్లిళ్లు ఎలా చేయాలని వాపోయారు. ఉరి శిక్ష పడ్డవారికి సైతం క్షమాభిక్ష ఉంటుందని, టికెట్లు కొట్టలేదనో, చిల్లర ఇవ్వలేదనో చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాలు తొలగిస్తే తమ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

పెండ్లికి అడ్డం వస్తున్నారనే..

ప్రియుడితో కలిసి అక్కను, తల్లిని చంపిన ఘటన

నిందితులు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

జవహర్‌నగర్, మార్చి 11: జవహర్‌నగర్ యాప్రాల్, లాలాగూడ పోలీస్టేషన్ పరిధిలో జంట హత్యలు కేసు నగరంలో సంచలనం సృష్టించిన విషయం విధితమే. ప్రేయసి దక్కదనే అక్కాసుతో ప్రియురాలి అక్క, తల్లిని చంపేస్తే పెండ్లికి అడ్డు ఉండొద్దని భావించి లాలాగూడలో అక్క జ్ఞానేశ్వరి(45)ని రొకలిబండతో కొట్టి చంపేసి సమీపంలోని మురుగు కాలువలో పేడేయగా, తల్లి సుశీల(60) చీరతో మెడకు బిగించి ఊపిరాడకుండాచేసి చంపిన నిందుతులను జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. జవహర్‌నగర్ ఎస్ హెచ్‌వో సైదయ్య తెలిపిన కథనం ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్‌లో నివసించే ఊడుగుల సుశీల(60) ముగ్గురు కూతుర్లు జ్ఞానేశ్వరి(45), లక్ష్మి(40) , ఉమామహేశ్వరి(35), కుమారుడు శివ(37)తో కలిసి నివసిస్తున్నారు. భర్త మరణించడంతో కారుణ్య నియామకంగా రెండో కూతురు లక్ష్మికి రైల్వే ఉద్యోగం రావడంతో అక్క జ్ఞానేశ్వరితో కలిసి లాలాగూడ రైల్వే క్వాటర్స్‌లో ఉంటున్నారు. అరవింద్‌కుమార్‌గుప్తా మేస్త్రీ పనులు చేసుకుంటూ ఏఎస్‌రావునగర్ జేకేకాలనీలో నివసిస్తుండేవాడు. సుశీల కుటుంబం యాప్రాల్‌లో ఇల్లు నిర్మించే క్రమంలో అరవింద్‌కుమార్ గుప్తా పరిచయం అయ్యడు. పరిచయం కాస్తా ప్రేమగా మారి లక్ష్మితో సహజీవనం చేస్తుండేవాడు. మా వివాహానికి అడ్డం పడుతున్న జ్ఞానేశ్వరి, సుశీలను అంతమొందిస్తే అడ్డు ఉండదని భావించి ఈ నెల 3న జ్ఞానేశ్వరిని, 6న సుశీలను చంపేశారు. ఈ నెల 10న అరవిందŠకుమార్‌గుప్తా, 11న లక్ష్మిని పట్టుకుని విచారించారు. అనంతరం అరవిందŠకుమార్‌గుప్తా, లక్ష్మిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. జంటహత్యల కేసును ఛేదించిన జవహర్‌నగర్ పోలీసులను సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

సీపీని కలిసిన భువనగిరి కొత్త డీసీపీ అక్షాంశ్‌యాదవ్

సిటీబ్యూరో, మార్చి 11 (నమస్తే తెలంగాణ): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ మంగళవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబును ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

బ్లాక్ ట్రేడింగ్ పేరుతో రూ.1.07 కోట్లు లూటీ

సీనియర్ మేనేజర్‌ను బోల్తా కొట్టించిన సైబర్ నేరస్థులు

సిటీబ్యూరో, మార్చి 11 (నమస్తే తెలంగాణ): ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ పేరుతో ఓ సీనియర్ మేనేజర్‌ను సైబర్‌నేరగాళ్లు బ్లాక్ ట్రేడింగ్ పేరుతో రూ.1.07 కోట్లు బురిడీ కొట్టించారు. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట్‌కు చెందిన బాధితురాలు ఓ ప్రైవేట్ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు ట్రేడింగ్‌పై అవగాహన ఉంది, ఈ క్రమంలోనే ఎఫ్ 5జెం ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ అనే సంస్థ వాట్సాప్ గ్రూప్‌లో చేరింది. ఆ తరువాత ట్రేడింగ్‌కు సంబంధించిన మెలుకువలు నేర్చుకోవాలంటూ అందుకు శృతి భాట్య , పృథ్వీ టి కిలాచంద్‌ల పేరుతో ఇద్దరు మాట్లాడుతూ సలహాలు సూచనలు చేశారు. దీంతో ఆమె వారి సూచనలతో డబుల్‌యుయువైక్యూఎజెడ్.కామ్ వెబ్ సైట్, జేఎంఎఫ్ఎస్ మ్యాక్స్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని వాటి ద్వారా ట్రేడింగ్ మొదలు పెట్టింది. మొదట రూ. 10 వేలు, ఆ తర్వాత రూ. 25 వేలు, రూ. 1.63 లక్షలు పెట్టుబడి పెట్టడంతో కొన్ని లాభాలు వచ్చాయి. ఇందులో ఎక్కువ లాభాలు రావని వీఐపీ గ్రూప్‌లో పెట్టుబడి పెడితే బ్లాక్ ట్రేడింగ్‌తో భారీ లాభాలు వస్తాయంటూ నేరగాళ్లు బాధితురాలికి సూచించారు. తన ఖాతాలో రూ. 67 లక్షలు, తండ్రి ఖాతాలో రూ. 46 లక్షలు డిపాజిట్ చేసింది. అయితే ట్రేడింగ్ యాప్‌లో స్క్రీన్‌పై కోట్ల రూపాయల లాభం చూపిస్తోంది, దీంతో ఆమె రూ. 17,28,00 చెల్లించింది. అయినా కూడా విత్ డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించలేదు. ఇలా ఆమె పెట్టిన పెట్టుబడిలో కొన్ని తిరిగి వచ్చినా రూ. 1,07,13,266 మోసానికి గురయ్యింది. దీనిపై బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

హబ్సిగూడలో దారుణం

పిల్లలను చంపి దంపతులు ఆత్మహత్య

ఉస్మానియా యూనివర్సిటీ: నగరంలోని హబ్సిగూడలో హృదయ విదారకమైన సంఘటన చోటు చేసుకుంది. ముందుగా తమ ఇద్దరు పిల్లల్ని చంపి, దంపతులిద్దరూ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. హబ్సిగూడ రోడ్ నెంబర్ 8లో నివాసముండే చంద్రశేఖర్ రెడ్డి (44) ఓ ప్రైవేటు కాలేజీలో లెక్చరర్ గా పని చేసేవాడు. ఆయన భార్య కవిత రెడ్డి(35) గృహిణి. ఆరు నెలలుగా చంద్రశేఖర్ రెడ్డికి ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి కూతురు శ్రీతరెడ్డి(13) విశ్వనాథ్ రెడ్డి (10) అనే పిల్లలు అన్నారు. ఆరు నెలలుగా చంద్రశేఖర్ రెడ్డి ఉద్యోగం లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పిల్లలను ముందుగా చంపి, ఆ తర్వాత తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. స్థానికులు 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను మార్చురీకి తరలించారు. రెండు సూసైడ్ నోట్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తన నిర్ణయం అందర్నీ బాధ పెట్టినప్పటికీ ఎవరికీ భారంగా ఉండలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కవిత తన సూసైడ్ నోట్‌లో పేర్కొంది. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

టికెట్ రద్దు కోసం చూస్తుంటే..

బంజారాహిల్స్, మార్చి 11: తన విమానం టికెట్‌ను కాన్సల్ చేసుకోవాలని ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తున్న వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించి డబ్బులు కాజేశారు. బంజారాహిల్స్ రోడ్ లో నివాసం ఉంటున్న ఎం.రాఘవరావు అనే వ్యాపారి ఈ నెల 9న తన ఫ్లైట్ టికెట్ క్యాన్సల్ చేయాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్‌లో చెక్ చేస్తున్నాడు. కస్టమర్ కేర్ నెంబర్ కోసం చూస్తుండగా ఓ వ్యక్తి ఫోన్ చేసి టికెట్ క్యాన్సల్ చేసేందుకు వివరాలు తీసుకున్నాడు. టికెట్ వివరాలను, ఫోన్ పే వివరాలు ఇస్తే డబ్బులు అకౌంట్‌లో వేస్తానంటూ చెప్పాడు. దీంతో రాఘవరావు తన ఫోన్ ను స్క్రీన్ షేర్ ద్వారా ఆ గంతకుడికి యాక్సెస్ ఇచ్చాడు. వివరాలు ఇవ్వగానే ఫోన్ పే ద్వారా రెండు దఫాలుగా రూ.94వేలు కాజేశాడు. క్షణాల్లోనే తన అకౌంట్‌లో నుంచి డబ్బులు డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో మోసం గుర్తించిన రాఘవరావు ఫోన్ కట్ చేశాడు. ఈ మేరకు సైబర్ హెల్ప్‌కు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

షామీర్ పేట్, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో గాయాలైన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసు కథనం ప్రకారం.. తుర్కపల్లి గ్రామానికి చెందిన బూస బాలయ్య(60) సోమవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో టీ తాగడానికి వెళ్తూ రాజీవ్ రహదారిని దాటుతుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలయ్య తలకు తీవ్ర గాయాలు కాగా ఆయనను చికిత్స నిమిత్తం ఆర్ వీఎం హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తికి గాయాలు కావటంతో అదే ఆసుప్రతిలో చికిత్స పొందుతున్నాడు.

విమానం ప్రమాదానికి గురికాలేదు

శంషాబాద్ రూరల్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పిందని విమానానికి తప్పిన ప్రమాదం శీర్షికన ఈ నెల 10న ప్రచురితమైన కథనంపై జీఎంఆర్‌హెచ్ఐఏ స్పందించింది. విమానం ప్రమాదానికి గురికాలేదని పేర్కొంది.

యువకుడి ఆత్మహత్య

మియాపూర్, మార్చి 11: అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వెస్టు గోదావరి జిల్లా పాడూరుకు చెందిన రోహిత్ కుమార్ తోటి స్నేహితులు సిద్దు , పవన్ లతో కలిసి తోషిబా కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఓల్డ్ హఫీజ్‌పేటలో ఒకే గదిలో ఉంటున్నారు. అస్వస్థతకుగురై రోహిత్ కుమార్ గదిలోనే ఉండగా పవన్, సిద్దులు ఉద్యోగానికి వెళ్లారు. విధులు ముగించుకుని సాయంత్రం గదికి వచ్చిన రోహిత్ కుమార్‌కు తలుపు తీయకపోవడంతో డోర్ పగులగొట్టి లోపలికి చూడగా రోహిత్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడు.

చీరలు చోరీ చేసిన మహిళ ల ముఠా అరెస్టు

బంజారాహిల్స్, మార్చి 11: మహిళా దినోత్సవం రోజున జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శనలో ఆరుగురు మహిళల ముఠా ఖరీదైన చీరలను తస్కరించారు. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్‌లోని జేవీ హిల్స్‌కు చెందిన ప్రముఖ డిజైనర్ అంజనా దేవి దండా బెంగళూరులో అనూ సిక్స్ యార్డ్స్ పేరుతో బోటిక్ నిర్వహిస్తుంటారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనూ సిక్స్ యార్డ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో దారా కేఫ్ అండ్ బిస్ట్రో రెస్టారెంట్‌లో డిజైనర్ వస్త్ర ప్రదర్శన నిర్వహించారు. అమ్మిన చీరలను లెక్కిస్తుండగా రూ.12లక్షల విలువైన 7 డిజైనర్ చీరలు స్టాక్‌లో కనిపించలేదు. దీంతో సీసీ పుటేజీని పరిశీలించగా ఆరుగురు మహిళలతో కూడిన ముఠా అనుమానాస్పదంగా సంచరించినట్లు తేలింది. చీరలను నడుము కింది భాగంలో దాచుకుని వెళ్లినట్లు గుర్తించారు. దీంతో అంజనాదేవి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

ఆలయంలో చోరీ .. నిందితులకు రిమాండ్

జేడీమెట్ల, మార్చి 11: ఆలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను జేడీమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేష్‌కుమార్, ఎసీపీ హనుమంతరావు వివరాలను వెల్లడించారు. గాంధీ నగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఇద్దరు నిందితులు చోరీకి పాల్పడడంతో పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి ఆభరణాలు,పూజ సామాగ్రిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. జేడీమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డిఐ కనకయ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

గడువు ముగిసిన తేదీలతో నూనె విక్రయిస్తున్న వైనం

సిటీబ్యూరో/మలక్ పేట, మార్చి 11(నమస్తే తెలంగాణ): ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన తర్వాత దానిపై వైట్నర్ పూసి మళ్లీ డేట్ రాసి తమ ఆయిల్ కంపెనీలకు చెందిన లేబుళ్లు అంటిస్తూ మంచి నూనెను విక్రయిస్తున్న అశోక్‌కుమార్ అగర్వాల్ అనే వ్యక్తిని మెటీరియల్‌తో సహా మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు మలక్‌పేట పూడ్‌సేఫ్టీ అధికారులకు అప్పగించారు. ఎక్స్‌పైరీ అయిన నూనెలు అమ్ముతున్నారంటూ వచ్చిన సమాచారంతో మలక్‌పేటగంజ్‌లోని గణేశ్ బాలాజీ లక్కడతర్ అనే ఆయిల్ దుకాణంపై సోమవారం రాత్రి సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, పూడ్ సేఫ్టీ అధికారులతో కలిసి దాడులు చేశారు. పోలీసుల దాడుల్లో తేదీ స్టిక్కర్లు లేకుండా, గడువు ముగిసిన తేదీ స్టిక్కర్లతో కూడిన 1.9లక్షల విలువైన 1014 లీటర్ల ఫ్రెష్ హార్ట్ బ్రాండ్ పేరుతో ఉన్న ఆయిల్ బాటిళ్లు, టిన్స్, కంపెనీల స్టిక్కర్లను స్వాధీనం చేసుకున్నారు. అశోక్‌కుమార్ ఎడిబుల్ ఆయిల్‌ను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి లైసెన్స్ రిపాక్ చేయకుండా తన దుకాణంలో గడువు ముగిసిన లేబుళ్లతో రీపాక్కింగ్ చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. వైట్నర్‌లను ఉపయోగించి గడువుతేదీ, బ్యాచ్‌నెంబర్లు దాచేసి అవసరమైన వారికి అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సైదాబాద్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సాయిరాం, ఎస్‌కె కవియుద్దీన్, మధు, పిసి శ్రీకాంత్‌తో పాటు కమిషనర్ టాస్క్‌ఫోర్స్, సౌత్‌ఈస్ట్‌జోన్, , పూడ్‌సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో బంగారు లాకెట్ చైన్ చోరీ

వెంగళరావునగర్, మార్చి 11 ఆర్టీసీ బస్సులోని ఓ మహిళా ప్రయాణికురాలి బంగారు లాకెట్ చైన్ చోరీకి గురైన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ కు చెందిన ప్రైవేట్ ఉద్యోగిని ఎ. సత